జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 27-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

నల్గొండ, జులై 26 : వానాకాలం సాగుపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఎల్‌నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల కురిసిన చెదురుముదురు వానలతో వేసిన పత్తి పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా వరి నాట్లు మాత్రం ముందుకు సాగడం లేదు. ఇప్పటికే 42 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు.జిల్లావ్యాప్తంగా సాధారణంగా ప్రతి యేటా వానాకాలంలో 2.79 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. ఈసారి వరి సాగయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో ప్రత్యామ్నాయ సాగే దిక్కయ్యే పరిస్థితులు స్పష్టంగా గోచరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం రైతులకు ప్రత్యామ్నాయ సాగుపై అవగాహన కల్పిస్తూ వారిని ఆ దిశగా ప్రోత్సహిస్తున్నది. తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలనే సాగు చేయాలని సూచిస్తున్నారు. చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలు, నువ్వులు, ఆముదం, కూరగాయల పంటలు సాగుచేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.




# చెర్వుగట్టులో భారీ అగ్నిప్రమాదం

## ఒక్క రాత్రిలో రోడ్డున పడ్డ వ్యాపార కుటుంబాలు

**తొలి ఏకాదశి వేళ చెర్వుగట్టులో విషాదయ-ఫైర్ ఇంజన్ ఆలస్యం కారణంగా.. భారీ ఆస్తి నష్టం**

**-18 షాపులు, గ్రామపంచాయతీ కార్యాలయం దగ్ధం.. రూ.3 కోట్లకు పైగా ఆస్తి నష్టం**



**నల్గొండ జులై 26,(ప్రజా జ్యోతి ):** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు పుణ్యక్షేత్రం వద్ద ఆదివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో సుమారు 18 షాపులు, గ్రామపంచాయతీ కార్యాలయం పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయంలోని విలువైన రికార్డులు కూడా దగ్ధమైనట్లు సమాచారం.తొలి ఏకాదశి పండుగ నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని భావించి వ్యాపారులు భారీగా సరుకులు నిల్వ ఉంచగా, అవన్నీ మంటల్లో కాలిపోయాయి.

మిగతా 4లో...

## కోహెన్స్ లైఫ్ సెన్సెస్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

**వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26(ప్రజాజ్యోతి):** కోహెన్స్ లైఫ్ సెన్సెస్,శ్రీహాన్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణతో కలిసి జిల్లా ఎస్పీ కె.నరసింహ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించటం అభినందనీయమని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని ప్రజలకు ఇలాంటి

మిగతా 4లో...

## తాగు నీటి సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్



**హాలియా,జూలై26(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో గల పబ్లిక్ టాప్స్ మోటార్ వైన్డింగ్ దెబ్బతిని కాలిపోవడంతో మోటారు పనిచేయక పోవడంతో 6,7,8 వార్డుల ప్రజలకు తాగునీరు అందకపోవడంతో వెంటనే స్థానిక 8వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్ స్పందించి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మున్సిపల్ కమీషనర్ రవీందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.తక్షణమే స్పందించి మున్సిపల్ సిబ్బంది సహకారంతో మరమ్మత్తు పనులు పూర్తి చేయించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్ మాట్లాడుతూ వార్డు పరిధిలో ప్రజలకు తాగునీటి సరఫరా అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్టియూసి అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్, మున్సిపల్ సిబ్బందితో కలిసి పాల్గొని మరమ్మత్తు పనులను వేగవంతం చేయడంతో కౌన్సిలర్ కు మున్సిపల్ అధికారులకు స్థానిక వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## చెరువు గట్టు గ్రామంలో రాత్రి అగ్ని ప్రమాదం

### - బాధితులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి, జులై 26 ( ప్రజా జ్యోతి ):** నార్కట్ పల్లి, మండలం చ ె ం ు ర ు గ ట్ట గ్రామంలోరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పలు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామ సర్పంచ్ ద్వారా సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదంలో నష్టపోయిన దుకాణదారులతో మాట్లాడి వారి ఆస్థి నష్టం వివరాలు అడిగి తెలుసుకొని చిన్న చిన్న దుకాణాలు నడుపుకొనే 20 పైగా షాప్ లు పూర్తిగా దగ్నం అవ్వటంతో వారికి ఒక్కొక్కరికి తక్షణ సహాయం క్రింద 20,000 రూపాయలు గౌరవ ఎమ్మెల్యే గారు వారికి అందించటమే కాకుండా జరిగిన నష్టంపై ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయ సహకారాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో అగ్నిమాపక భద్రతా చర్యలను మరింత బలోపేతంచేయాలని, విద్యుత్ వ్యవస్థను పూర్తిగా పరిశీలించి అవసరమైన మరమ్మతులుచేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జీఆర్ ఫౌండేషన్ అండగా.. 50 కేజీల బియ్యం పంపిణీ



**తుంగతుర్తి,జులై26,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన కత్తుల వెంకన్న సతీమణి కత్తుల నవ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని జీఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి తమ వంతు సహాయాన్ని అందించారు.జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీఆర్ ఫౌండేషన్ సభ్యులు నల్లబెల్లి వెంకటేష్, బొంకూరి రాంబాబు, పోలేపల్లి కిరణ్, దుర్సోజు శివకుమార్, అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్, కత్తుల నరేందర్, కత్తుల నవీన్, మల్లెపాక అజిత్, బంగారు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కటికనేని లక్ష్మణరావు 82వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి





**గుడిపల్లి, జూలై26(ప్రజాజ్యోతి):** ప్రముఖ నాయకులు, దివంగత కటికనేని లక్ష్మణరావు 82వ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కటికనేని లక్ష్మణరావు సమాజానికి చేసిన సేవలు ఎనలేనివని, ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన పడిన తపనను ఈ తరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు అభిమానులు పాల్గొని “జోహార్లు కటికనేని లక్ష్మణరావు” అంటూ నినాదాలు చేశారు. ఆయన చూపిన బాటలోనే తామంతా నడుస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

## ఆర్టీసీ కార్మికుల కోసం హక్కుల కోసం స్టాఫ్ డవర్కర్స్ ఫెడరేషన్ ను గెలిపించండి


### - కెఎస్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి



**నార్కట్ పల్లి, జులై 26 ( ప్రజా జ్యోతి):** నల్గొండఆర్టీసీ రక్షణ- కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న కార్మిక వారధి- పోరాటాల సారధి స్టాఫ్ ఌ వర్కర్స్ ఫెడరేషన్ ను ఆదరించి రాబోయే ఆర్టీసీ ఎన్నికల్లో గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కే ఎస్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం నార్కట్ పల్లి డిపోలో ఆర్టిసి కార్మికుల సంపూర్ణ ఉద్యోగ భద్రత, ప్రభుత్వం, యాజమాన్యంతో జరిగిన చర్చల సారాంశం, భవిష్యత్తు పరిష్కారాలు, మార్గాలు కార్మికుల్లో ముఖాముఖి కార్యక్రమాన్ని రీజియన్ కమిటీ చేపట్టింది,, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా రాష్ట్ర కోశాధికారి కే ఎస్ రెడ్డి మాట్లాడుతూ తమ సంఘం ఆవిర్భావం నుండి నేటి వరకు కార్మికుల హక్కుల రక్షణ కోసం ఆర్టీసీ పరిరక్షణ కోసం పనిచేస్తుందని అనేక ఐక్య పోరాటాలు చేశామని కార్మికుల పట్ల చిత్తశుద్ధితో ముందుకు పోతున్న సంఘానికి కార్మిక వర్గం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో జరిగిన సమ్మె చర్చలో భాగంగా యాజమాన్యం ప్రభుత్వం ముందు అనేక డిమాండ్లను పెట్టామని ఉద్యోగ భద్రత,ఆర్టీసీ కార్మికుల విలీనం పై అధ్యయనం చేసి ఉద్యోగ భద్రతకు ఆటంకంగా ఉన్న రెగ్యులేషన్స్ మార్చాలని డిమాండ్ చేస్తున్న ఏకైక సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ దేనిని అన్నారు. రెండు నెలలు కావస్తున్న ఈడీల కమిటీలతో అంశాలు అమలు చేయడం కోసం మళ్లీ పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, జూనియర్ అసిస్టెంట్ పాసైన కార్మికులకు వెంటనే పోస్టింగులు ఇచ్చి రెగ్యులర్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2019 నుండి ఆర్టీసీల్లో యూనియన్ కార్యకలాపాలు అనుమతి లేకున్నా కూడా కార్మికులకు వెన్నంటే ఉంటూ వారి కష్టాల్లో నష్టాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉన్న సంఘం ఎస్ డబ్ల్యూ ఫ్ దేనని అన్నారు. విలీన ప్రక్రియలో ఎస్డబ్ల్యూఎఫ్ ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గా ఐక్యత కోసం కార్మికుల హక్కుల కోసం పనిచేసే సంఘాన్ని ఎఫ్ డబ్ల్యూ ఫ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, కోశాధికారి బైరు శ్రీ కాంట్లం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భయ్యన్న, నాయకులు ఐలయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కే వి రెడ్డి, సునీత, లింగమ్మ, యాదయ్య ఎమ్ ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ ఎన్నికతో “దేవాలయానికి కొత్త పాలకవర్గం”

### దేవాలయ అధ్యక్షుడిగా నల్ల చిన్న మల్లయ్య ఏకగ్రీవ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ఇందిరానగర్ కాలనీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ నూతన అధ్యక్షుడిగా నల్ల చిన్న మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడిగా గురు దానయ్య, ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పోతగల నరహరి, పోతగల రాజు, కరగల్ల రాములు, కుక్క బాలరాజ్, నల్ల శ్రీను, పెద్దల బాలయ్య, చెరుకు వెంకటేశం, కొమ్ము ఉషయ్య, ఎడ్ల లింగస్వామి, ఓరుగంటి రాకేష్, మూటపురం రవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవాలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.మాజీ చైర్మన్లు, కాలనీ పెద్దల సమక్షంలో జరిగిన ఈ ఎన్నిక కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, మాజీ చైర్మన్లు పెద్దల నరసింహ, కుక్క మారయ్య, పెద్దల యాదయ్య, పోతగల బాలరాజ్, కరగల్ల కుమార్, చెరుకు నరసింహ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా వంగ శంకర్ ఏకగ్రీవ ఎన్నిక

### - హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**తుంగతుర్తి, జులై 26,(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన వంగ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ్ల ఆంజనేయులు వెల్లడించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగిన సమావేశం లో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ అధ్యక్షుడు వంగ శంకర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, నియోజకవర్గంలోని కళాకారులందరినీ సంఘం ఆధ్వర్యంలో ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానని అన్నారు.వంగ శంకర్ ఎన్నిక పట్ల వెంపటి గ్రామస్తులు, కళాకారులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో కళాకారుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి అండగా రాష్ట్ర సంఘం

### - రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్



**భూదాన్ పోచంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ అన్నారు. భూదాన్ పోచంపల్లిలో వివేర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని, అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన రామన్నపేట మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరికంటి మహేష్ కుటుంబ సభ్యులకు కుటుంబ భరోసా పథకం కింద రూ.4.10 లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్లు సాంకేతిక మార్పులకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సంఘం ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, జగదీష్ గౌడ్, గ్రామాల అప్పిరెడ్డి, చిలువేరు ప్రవీణ్, బొమ్మగాని గణేష్, మండల అధ్యక్షుడు కేమ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.ం

## లారీ ఢీకొని యువకుడు మృతి మరో ఇద్దరికి గాయాలు



**మిర్యాలగూడ, జులై 26,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు జంకు తండా ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో లారీ ఢీకొని బైక్ పై వెళ్తున్న ఓ యువకుడు చనిపోగా, మరో ఇద్దరికి గాయాలైన సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన గుడుగుంట్ల విజయ్ ప్రసాద్ (31) తన స్నేహితుడైన కొండ అజయ్ బైకు పై కోదాడ - జడ్చర్ల హైవేపై వెళ్తున్నాడు. బైక్ నడుపుతున్న అజయ్ లారీని ఓవర్ టేక్ చేసి జంకుతండా వైపు వెళ్లేందుకు మలుపు తిరుగుతుండగా వెనక నుండి అతివేగంగా వచ్చిన లారీ బైకు ను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో విజయ్ ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందగా, అజయ్ తో పాటు మరో యువకుడు గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ గొల్ల ప్రకాష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు.

## ఎమ్మెల్యే సామెల్ కోమటిరెడ్డి బ్రదర్స్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్



**తుంగతుర్తి, జులై 26,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఇటీవల కోమటిరెడ్డి బ్రదర్స్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో ఇక్కడ తెచ్చుకొని ఎమ్మెల్యే అయిన నీవు వారు చేసిన సహాయాన్ని మరచి మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. నాడు ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రచారంలో తిరిగి డబ్బు ఖర్చు పెట్టుకుని గెలిపించిన ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ది అన్నారు. అలాంటి వ్యక్తిపై నేడు ఎమ్మెల్యే సామెల్ అక్కసు వెళ్ళగక్కుతున్నారంటే ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. తుంగతుర్తి తో రాజగోపాల్ రెడ్డికి సంబంధం లేకుంటే ఎందుకు టికెటు ప్రాధేయపడ్డారో సమాధానం చెప్పాలని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ వై తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి మల్లెపాక చంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాసర్ల రాములు, కాసర్ల చంద్రయ్య, కాసర్ల సైదులు, నకరికంటి అయోధ్య,చింతకుంట్ల నాగయ్య, పేర్ల నరేష్, పేర్ల ప్రహ్లాద, జటంగి హరిప్రసాద్, జటంగి గంగయ్య, వీరబోయిన సందీప్, వీరబోయిన నరేష్, పచ్చిపాల గణేష్, వర్దల్లి నరేష్, దాచేపల్లి సతీష్, జటంగి మహేష్, కంచం సంతోష్,మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభీష్టం మేరకే తహసిల్దార్ కార్యాలయం నిర్మించాలి

### - రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసం ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవద్దు: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలోజు సైదులు



**తుంగతుర్తి, జులై 26..** మండల కేంద్రంలోని 16 గ్రామ పంచాయతీల ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతంలోనే తహసిల్దార్ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలోజు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్వలాభాల కోసం ప్రజలకు అసౌకర్యం కలిగే ప్రాంతంలో తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానికేతర రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోరంట్ల గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 172, 174లో భూములు కొనుగోలు చేసి, అనంతరం వాటిలో కొంతభాగాన్ని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారికి విక్రయించారని తెలిపారు. అనంతరం రెండు ఎకరాల భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేశారని చెప్పారు. అదే సమయంలో తహసిల్దార్ కార్యాలయం పేరుతో బోర్డులు ఏర్పాటు చేసి అక్రమ లేఅవుట్లు సృష్టించే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. రెడ్డిగూడెం--పోలుమళ్ల రహదారి, ప్రభుత్వ దొంక, ఎస్సారెస్పీ కాల్వ, ఆర్ అండ్ బీ శాఖకు చెందిన ప్రభుత్వ భూములను ఆక్రమించి, రెవెన్యూ రికార్డుల్లో అక్రమ మార్పులు చేశారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో లేని ప్రాంతంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, అది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులకే లబ్ధి చేకూర్చే చర్యగా మారుతుందని సైదులు విమర్శించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సర్వే నంబర్లు 172, 174లో సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని, అక్రమంగా ఏర్పాటు చేసిన తహసిల్దార్ కార్యాలయం బోర్డులను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల ప్రజల అభీష్టం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తహసిల్దార్ కార్యాలయ నిర్మాణంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## దొనకొండ రమేష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ వై నాయకుడు మల్లెపాక చంటి



**తుంగతుర్తి, జులై 26,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వై తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి మల్లెపాక చంటి ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొనకొండ రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన మల్లెపాక చంటికి తగిన గుర్తింపు, బాధ్యతలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మల్లెపాక చంటి మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నాయకత్వం అప్పగించే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని మల్లెపాక చంటికి శుభాకాంక్షలు తెలిపారు. కాసర్ల రాములు, కాసర్ల చంద్రయ్య, కాసర్ల సైదులు, నకరికంటి అయోధ్య, చింతకుంట్ల నాగయ్య, పేర్ల నరేష్, పేర్ల ప్రహ్లాద, జటంగి హరిప్రసాద్, జటంగి గంగయ్య,వీరబోయిన సందీప్, వీరబోయిన నరేష్,పచ్చిపాల గణేష్, వర్దల్లి నరేష్, దాచేపల్లి సతీష్, జటంగి మహేష్, కంచం సంతోష్,మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెన్స్ లైఫ్ సెన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26(ప్రజాజ్యోతి):** కోహెన్స్ లైఫ్ సెన్సెస్,శ్రీహాన్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణతో కలిసి జిల్లా ఎస్పీ కె.నరసింహ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించటం అభినందనీయమని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు కోహెన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే జీవితం ఆనందంగా ఉండదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు.మంచి అలవాట్లు అలవరుచుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, గుండె సంబంధిత పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, ఇతర ఆరోగ్య సమస్యలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, భరోసా సెంటర్ ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమ, ఏఎస్ఐ సైదాబీ, మున్సిపల్ కౌన్సిలర్ విజయ నాయక్, శ్రీహన్ హాస్పిటల్ డాక్టర్ గిరిధర్ రెడ్డి, డాక్టర్ విజిత రెడ్డి, డాక్టర్ వెంకటేష్, కోహెన్ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చెర్వుగట్టులో భారీ అగ్నిప్రమాదం ఒక్క రాత్రిలో రోడ్డున పడ్డ వ్యాపార కుటుంబాలు

### తొలి ఏకాదశి వేళ చెర్వుగట్టులో విషాదయి-ఫైర్ ఇంజన్ ఆలస్యం కారణంగా.. భారీ ఆస్తి నష్టం

### -18 షాపులు, గ్రామపంచాయతీ కార్యాలయం దగ్ధం.. రూ.3 కోట్లకు పైగా ఆస్తి నష్టం





**నల్గొండ జులై 26,(ప్రజా జ్యోతి ):** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు పుణ్యక్షేత్రం వద్ద ఆదివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో సుమారు 18 షాపులు, గ్రామపంచాయతీ కార్యాలయం పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయంలోని విలువైన రికార్డులు కూడా దగ్ధమైనట్లు సమాచారం.తొలి ఏకాదశి పండుగ నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని భావించి వ్యాపారులు భారీగా సరుకులు నిల్వ ఉంచగా, అవన్నీ మంటల్లో కాలిపోయాయి. ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా సుమారు రూ.3 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.గత 25 ఏళ్లుగా అక్కడే బొమ్మలు, చిల్లర సామాన్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న పలు కుటుంబాలు ఒ క ్ క ని ా రి గ ా నిరాశ్రయులయ్యాయి. ఒక కుటుంబం కూతురు పెళ్లి కోసం దాచుకున్న 30 తులాల బంగారం, రూ.50 లక్షల నగదు, భూమి పత్రాలు, పిల్లల విద్యా ఒరిజినల్ సర్టిఫికెట్లు కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేసింది. మరికొందరు నగదు, బంగారు ఆభరణాలు మంటల్లో దగ్ధమయ్యాయని కన్నీరుమున్నీరయ్యారు.మంటలు వ్యాపించే సమయంలో మూడు గ్యాస్ సిలిండర్లు పేలినట్లు స్థానికులు తెలిపారు. ఫైర్ ఇంజన్ ఆలస్యంగా రావడంతో పాటు మొదట వచ్చిన వాహనంలో నీరు లేకపోవడంతో మంటలు మరింత విస్తరించి భారీ నష్టం జరిగిందని బాధితులు ఆరోపించారు.గ్రామపంచాయతీకి లీజు చెల్లించి షాపులు నిర్వహిస్తున్న వ్యాపారులకు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించడంతో పాటు చెల్లించిన లీజు మొత్తాన్ని తిరిగి చెల్లించి, పునరావాసం కల్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కొడుకుని చూసి వస్తానని వెళ్లిన వివాహిత అదృశ్యం



**మిర్యాలగూడ, జులై 26,( ప్రజాజ్యోతి** గురుకులం లో చదువుతున్న కుమారుడ్ని చూసి వస్తానంటూ వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామానికి చెందిన 33సంవత్సరాల వయసున్న కిలారీ అనిత ఈనెల 13వ, తారీఖున కేతేపల్లి మండలం బొప్పారం గ్రామంలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కుమారుడు శివ సాయిని చూసేందుకు వెళుతున్నానంటూ ఇంటి నుండి బయలుదేరింది. అక్కడినుండి విజయవాడ వెళుతున్నానని వెళ్లిపోయినట్లు భర్త జానకి రాములు తెలిపాడు. నాటినుండి అన్నారం గ్రామానికి కానీ, ఆమె పుట్టిల్లు అయిన త్రిపురారం మండలం మర్రిగూడ కానీ చేరుకోలేదని, బంధువులు స్నేహితులు చుట్టుపక్కల ప్రదేశాలలో వెతికిన జాడ తెలియకపోవటంతో ఆదివారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మహిళ సుమారు 5 అడుగుల ఎత్తు ఉండి, పంజాబీ డ్రెస్ ధరించి ఉందని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రూరల్ సీఐ 87126715151 కు గానీ, ఎస్ ఐ 8712670189 నెంబర్ కు గానీ సమాచారం తెలిపాలని కోరారు.

# చిన్ననాటి మిత్రుడికి పూర్వ విద్యార్థుల చేయూత

### - స్నేహానికి సార్థకత చూపిన దేవలమ్మనాగారం పూర్వ విద్యార్థులు

### - రూ. 1.10 లక్షల నగదు అందజేత





**చౌటుప్పల్, జులై 26 ( ప్రజా జ్యోతి ):** ప్రమాదవశాత్తు మృతి చెందిన చిన్ననాటి మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆయనతో కలిసి చదువుకున్న స్నేహితులు ముందుకు వచ్చారు. దేవలమ్మనాగారం ప్రభుత్వ పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో కలిసి పదో తరగతి చదివిన రావుల శ్రీశైలం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.తీవ్ర శోకసంద్రంలో ఉన్న మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పూర్వ విద్యార్థులు, తమవంతు బాధ్యతగా సేకరించిన రూ. 1.10 లక్షల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి తోడుగా ఉండడమే తమ ప్రాథమిక బాధ్యత అని, భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు ఆత్మీయ భరోసానిచ్చారు.ం

# పిలాయపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

### - సీపీఎం




**భూదాన్ పోచంపల్లి, జూలై 26(ప్రజాజ్యోతి):** మండలంలోని పిలాయపల్లి గ్రామంలో అధ్వానంగా మారిన దేశ్‌ముఖి--రావిరాల రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఆదివారం గ్రామంలో నిర్వహించిన సీపీఎం శాఖ సమావేశంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు గూడూరు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రహదారి గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో అందల జ్యోతి, కంజర్ల అశోక్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా మాంసం విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు



**మిర్యాలగూడ,జూలై 26, ( ప్రజాజ్యోతి ):** లైసెన్సులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం ఖమ్మం రోడ్డు, హనుమాన్ పేట సాగర్ రోడ్డు, ఈదులగూడ, మునిసిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డు, వీధుల్లో పొట్టేలు, గొర్రె మాంసం విక్రయిస్తున్న ఫుట్ పాత్, లైసెన్స్ లేని దుకాణాలపై పురపాలక శానిటరీ ఇన్స్పెక్టర్ రవితేజ ఆధ్వర్యంలో శానిటరీ జవాన్లు తనిఖీలునిర్వహించారు. రోడ్లపై అపరిశుభ్ర వాతావరణంలోలైసెన్స్ లేకుండా మాంసం విక్రయించడం నేరమని విక్రయదారులకు తెలిపి మళ్లీ ఇదేవిధంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

## తెలంగాణ వార్డ్ మెంబర్స్ ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా చదుర్ల శ్రీనివాస్



**మిర్యాలగూడ, జులై 26,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్స్ ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ చదుర్ల శ్రీనివాస్ ను నియవిస్తూ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల కార్తిక్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## సామ్య తండా తీజ్ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, జులై 26,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడమండలం సామ్య తండా లో ఆదివారం నిర్వహించిన గిరిజనుల సాంప్రదాయ తీజ్ పండుగ వేడుకల్లోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) పాల్గొన్నారు. గిరిజనమహిళలు,యువతులుసంప్రదాయవస్త్రధారణలోపాటలు, నృత్యాలతోనిర్వహించిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తీజ్ పండుగ గిరిజన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే విశిష్టమైన పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, కుటుంబ సౌభాగ్యం, సమాజ శ్రేయస్సు కోసం గిరిజన మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం గిరిజన మహిళలు, ప్రజలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆనందోత్సవాల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26(ప్రజాజ్యోతి):** :1981-82 విద్యా సంవత్సరంలో జిల్లా కేంద్రంలోని యూపీఎస్ నంబర్-1లో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రాండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందంగా గడిపారు. నాటి ఉపాధ్యాయుల బోధన, మార్గదర్శకత్వంలో తాము నేడు ఉన్నత స్థాయిలో ఉన్నామని అన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నర్సయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు ఎల్గూరి పాండు గౌడ్,కక్కిరేణి చంద్రశేఖర్,సుధాకర్, గోపినాథ్, రాజశేఖర్, వీరయ్య, స్వరూపరాణి, కాంతమ్మ, నవనీత, ముంతాజ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో నిరంతరాయంగా తాగునీటి ని అందించడమే లక్ష్యం

### -అమృత్ 2.0 పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, జులై 26,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రతి ఇంటికి 24 గంటల పాటు నాణ్యమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేస్తున్న అమృత్ స్కీమ్ 2.0 పనులను ఆదివారంమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద దేవులపల్లి వద్ద అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న నూతన పంప్ హౌస్ మరియు నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను పబ్లిక్ హెల్త్ శాఖఅధికారులతో కలిసి పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువు లోపు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న 12 నూతన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల పనుల వివరాలనుఅధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, పట్టణ ప్రజలకు నిరంతరాయంగా 24 గంటల తాగునీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో తాగునీటి సమస్య గతంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమృత్ 2.0 పథకం పూర్తయిన అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన, నిరంతర తాగునీటి సరఫరాఅందుబాటులోకి వస్తుందని పేర్కొన్నా రు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఇ వెంకటేశ్వర్లు , ఇతర అధికారులు, కాంట్రాక్టర్లు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన చారిత్రక విజయం

### పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నీట్ పేపర్ లీక్ ఘటన నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళులర్పిస్తూ,వారి పోరాట స్ఫూర్తికి ఈ విజయాన్ని అంకితం చేస్తూ 100 ఫీట్ల రోడ్డు నుంచి ఎన్‌హెచ్-65 వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ,నీట్ పేపర్ లీక్,పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు, యువతకు, ప్రజాస్వామ్య శక్తు లందరికీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) సూర్యాపేట జిల్లా కమిటీ విప్లవాభినందనలు తెలియజేస్తోంది. విద్యార్థులు ఐక్యంగా, పట్టుదలతో, ఒకే లక్ష్యంపై పోరాడితే ఎంతటి అధికారాన్నైనా జవాబుదారీగా నిల బెట్టవచ్చని ఈ పోరాటం మరోసారి నిరూపించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమం సాధించిన ముఖ్యమైన రాజకీయ విజయం. ఇది సంఘటిత విద్యార్థి శక్తికి నిదర్శ నమని అన్నారు. దేశ విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన విధానాలు, పరీక్షల కేంద్రీకరణ, విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు ఇప్పటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల ఐక్యతను దెబ్బతీయడం, శాస్త్రీయ దృక్పథాన్ని బలహీనపరచడం, ప్రశ్నించే స్వభావాన్ని అణచివేయడం వంటి ప్రయత్నాలను మనం మరింత సంఘటితంగా ఎదుర్కోవాలని సూచించారు. ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కులుగా అందే వరకు, సమానమైన, శాస్త్రీయ, ప్రజాస్వామ్య విద్యా వ్యవస్థ ఏర్పడే వరకు విద్యార్థి ఉద్యమం తన పోరాటాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చారిత్రాత్మక ఉద్యమంలో నిజాయితీగా, నిస్వార్థంగా పాల్గొన్న ప్రతి విద్యార్థికి పిడిఎస్యు మరోసారి విప్లవ జేజేలు పలుకుతోందని తెలిపారు. విద్యార్థుల ప్రాథమిక డిమాండ్లు నెరవేరే వరకు మన పోరాటాన్ని కొనసాగిద్దాం. ఒకే దేశం-ఒకే పరీక్ష విధానాన్ని రద్దు చేయాలన్నారు. జాతీయ విద్యా విధానం--2020ను ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను నిలిపివేసి ప్రజలందరికీ సమానమైన,శాస్త్రీయ, ప్రజాస్వామ్య విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులుమందడి శ్రీధర్,సాయి,మహేష్,నవీన్,ప్రవీణ్,వినయ్, రాజు,మనీ,నాని,శివ,లింగస్వామి ,భార్గవ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి భక్తుల సహకారం ఎంతో కీలకం

**- శివాలయం పక్క స్థలంలోనే ఆలయ నిర్మాణంకి ఏకగ్రీవ తీర్మానం**

**- మంత్రి ఉత్తం సహకారంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం-మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**



**హుజూర్ నగర్ జూలై 26 (ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి భక్తుల సహకారం ఎంతో కీలకం అని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.పట్టణంలోని శివాలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, అట్లూరి హరిబాబు , గెల్లీ రవి, కోట సూర్య ప్రకాష్ ,పశ్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శివాలయం పక్కనే ఉన్నటువంటి స్థలంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహాయ, సహకారాలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు.కాగా సమావేశంలో పాల్గొన్న భక్తులందరూ ఆలయ నిర్మాణానికి ఏకగ్రీవశీగా తీర్మానం తెలిపారు. శివాలయం పక్కనే ఉన్నటువంటి 2300 గజాల స్థలంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.శ్రావణమాసంలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు.సుమారు 3 కోట్లతో ఆలయాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు లక్ష రూపాయల చొప్పున విరాళం ప్రకటించారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన దాతలు ఆలయ కమిటీ అభినందించారు. కోలా నాగేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో దేవరం ప్రభాకర్ రెడ్డి, తండు సైదారత్నం, బెల్లంకొండ అమర్, కామిశెట్టి కిరణ్, అయ్యప్ప, శాఖమూరి సతీష్, బత్తిని శ్రీనివాసు, ఉప్పల సత్యనారాయణ, కోటేశ్వరరావు, పెండ్యాల నాగేందర్, సురేందర్, బెల్లంకొండ లలిత శ్రీనివాసు, జక్కుల శంబయ్య , గొట్టే రాము, చిట్టిప్రోలు నాగేశ్వరరావు, పిట్టల గురవయ్య, కంచర్ల రవీందర్ రెడ్డి, రామిశెట్టి రాము, ఆకుల రాము, తూముల శ్రీనివాసు, కర్నే కృష్ణ, గుర్రం శ్రీనివాసు, పిడమర్తి ఇంద్రబాబు, వేముల నరసయ్య, దొడ్డారపు జగదీష్ కుమార్, శ్రీమన్నారాయణ, చిల్లంచర్ల ఆనంద్, సుధాకర్, రాంబాబు, సతీష్, మంజునాథ శ్రీనివాసు పాల్గొన్నారు.



# వట్టే జానయ్య యాదవ్ వజ్ర మిల్లు పై దాడులు రాజకీయ కుట్ర

**అడిషనల్ కలెక్టర్‌కు సమాచారం లేకుండా విజిలెన్స్ దాడులు చేయడంపై ప్రశ్నలు**

**69 కోట్ల స్కామ్ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదు**

**బీసీలను ఏకం చేస్తున్నారనే కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్‌ను రాజకీయంగా దెబ్బతీయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విజిలెన్స్ దాడులు చేయిస్తోందని టిఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య తీవ్రంగా ఖండించారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో టిఆర్పి పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక అడిషనల్ కలెక్టర్‌కు సైతం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే విజిలెన్స్ అధికారులు ఈ దాడులు నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు.**ఆధారాలు చూపించకుండానే దుష్ప్రచారం:**గత మూడు రోజులుగా పత్రికల్లో, సోషల్ మీడియాలో వట్టే జానయ్య యాదవ్‌పై వస్తున్న ?69 కోట్ల ధాన్యం స్కామ్ ఆరోపణలు ముమ్మాటికీ అవాస్తవమని స్పష్టం చేశారు. రూ. 69 కోట్లు స్కాం అయిందని చెప్తున్న ప్రభుత్వం.. ఆ ధాన్యాన్ని కళ్లారా చూపించేంతవరకు కూడా ఆగలేకపోతోంది అని వారు మండిపడ్డారు.వజ్ర రైస్ మిల్లులో అన్యాయం జరిగిందని, వడ్లు, బియ్యం అమ్ముకున్నారంటూ పెట్టిన కేసులు, చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. చట్టాన్ని గౌరవించడమే కాకుండా, కార్యకర్తలకు సైతం చట్ట పరిధిలోనే పనిచేయాలని సూచించే వ్యక్తి వట్టే జానయ్య యాదవ్ అని, ఆయన తప్పించుకుని తిరుగుతున్నారనడం కేవలం దుష్ప్రచారమేనని కొట్టిపారేశారు.బీసీల ఐక్యతను చూసి ఓర్వలేకే..తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మధ్య ఉంటూ, ప్రత్యేకించి బీసీ సామాజిక వర్గాలను ఏకం చేయడంలో వట్టే జానయ్య యాదవ్ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని.. ప్రజలను చైతన్యపరుస్తున్నారనే భయంతోనే అధికార పార్టీ ఈ దాడులకు తెగబడిందని వారు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు అంతర్గతంగా కుట్ర పన్ని, అధికార పార్టీతో చేతులు కలిపి ఈ దాడులు చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా క్షేత్రంలో ఉన్న ఒక కీలక నేతపై జరుగుతున్న ఈ రాజకీయ కక్షసాధింపు చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారని, త్వరలోనే వీటికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కోనే మంజుల గౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్లో వర్గీకరణ, రోస్టర్ విధానం పై అవగాహన



**నల్గొండ జులై 26,(ప్రజా జ్యోతి ):** నల్గొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ భవనం బి టి ఎస్ నల్గొండ నందు ఆదివారం. రాజ్యాంగ హక్కు పరిరక్షణ. ఎస్సి వర్గీకరణ మరియు రోస్టర్ విధానం పై అవగాహన సదస్సు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు ఈసశీ మారయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా. భీమ్ మిషన్ ఐడియాలజీ రాష్ట్ర అధ్యక్షులు. దామల్ల సర్వయ్య. రాష్ట్రంలో తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ పై. రోస్టర్ విధానం రద్దు చేయాలి. రాష్ట్రంలో మాలలకు అన్యాయం జరిగిందని అటు బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం. పంజాబ్ బీహార్ రాష్ట్రాల్లో రిజర్వేషన్ తీసుకువచ్చి తెలంగాణలో తీసుకురావడంతో మాల జాతిలో రేపు భవిష్యత్తులో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు కానీ ఇతర చదువుల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో. భీమ్ మిషన్ ఐడియాలజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. చిట్టిబాబు. డాక్టర్ రాజు. బోగరి విజయ్ కుమార్. గోలి సైదులు. డాక్టర్ నామ. చిన్న వెంకట రాములు. ఎంఎల్ వెంకట్రావు రావిరాల ఆంజనేయులు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్.సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు. ఈసం మారయ్య. గోలి మల్లేష్. ఉపాధ్యక్షులు గాదరి సుందరయ్య. కోశాధికారి సింగం వెంకటయ్య. అద్దంకి బుచ్చి రాములు.మానే కాశయ్య. మేకల చెన్నకేశవులు. ఎర్రమల్ల లక్ష్మి నర్సు. ఈర్జాల.సంపత్ కుమార్. దేవయ్య. మంచాల బాలరాజు ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు రిటైర్డ్ ఎంప్లాయిస్ మరియు నిరుద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# బస్వాపురం రిజర్వాయర్‌లో మునిగి వ్యక్తి మృతి

**భువనగిరి,రూరల26(ప్రజాజ్యోతి)**



తేదీ 26.07.2026 న మధ్యాహ్నం సుమారు 12:00 గంటల సమయంలో,భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బందికి డయల్-100 ద్వారా బస్వాపురం రిజర్వాయర్‌లో ఒక వ్యక్తి నీటిలో మునిగిపోయినట్లు సమాచారం అందింది.వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టగా,నీటిలో మునిగిపోయిన మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు.మృతుడు మహ్మద్ నయీమ్ షాషా జునైద్,తండ్రి అజీమ్, వయస్సు 39 సంవత్సరాలు,వృత్తి డ్రైవర్, నివాసం బంజారాహిల్స్, హైదరాబాద్‌గా గుర్తించారు. విచారణలో,మృతుడు తన స్నేహితులతో కలిసి బస్వాపురం రిజర్వాయర్‌కు చేపలు పట్టేందుకు వెళ్లినట్లు తెలిసింది.ఈ క్రమంలో మృతుడు మరియు మరో ఇద్దరు వ్యక్తులు చేపలు పట్టేందుకు నీటిలోకి దిగగా,మృతుడి కాలుకు ఏదో వస్తువు చిక్కుకోవడంతో అతను,సమతుల్యత కోల్పోయి నీటిలో మునిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్లడైంది.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,భువనగిరికి తరలించి, అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ తెలిపారు. వీ

## తుంగతుర్తి అభివృద్ధికి బాటలు



**నూతనకల్, జూలై 26 (ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మందుల సామేల్ ఎన్నికైన తర్వాతనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని తుంగతుర్తి నియోజకవర్గం సామేల్ శాసనసభ్యులు అయిన రెండున్నర సంవత్సరాలలో అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకెళ్తుందని తెలిపారు. 40 కోట్ల నిధులతో మన మండలాన్ని అభివృద్ధి పదంలో ఉంచారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచడం చూసి ఓర్వలేని, గిట్టని కొంతమంది వారిపై విమర్శలు చేస్తున్నారని, మందుల సామేల్ తెలంగాణ ఉద్యమంలో చురకైన పాత్ర పోషించారనేదీ ఒక ఎత్తైతే, తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండడం ఒక ఎత్తు, ఈ రెండు తోడై సామేల్ 52,000 మెజారిటీతో విజయం సాధించారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎటువంటి వర్గాలు లేవని,చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే అది అధిష్టానం చూసుకుంటుందని,మన నాయకులంతా ఒకటిగా పోరాడి,మన నియోజకవర్గ అభివృద్ధి పథంలో పాలుపంచుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అనంతల శ్రీనివాస్,దీపాశంకర్ నాయక్, జ్యోతి సుధాకర్, నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు,జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న,సైరెడ్డి సుధీర్ రెడ్డి,చంద్రారెడ్డి,కృష్ణ ప్రశాంత్, అంబేద్కర్, సూరయ్య, నాగమల్లు,ఇరుగు కిరణ్, అశోక్,బద్రి,క్రాంతి,శ్రీకాంత్, మధు,వీరబాబు,నవీన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో ఘనంగా 18వ ఈశా గ్రామోత్సవం

### గ్రామీణ యువతలో ఉత్సాహం నింపిన ఈశా గ్రామోత్సవం

### ఆటల సందడిలో గ్రామీణ ఐక్యతకు నిదర్శనమైన ఈశా

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి

**నల్గొండ జులై 26,(ప్రజా జ్యోతి ):**
నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం 18వ ఈశా గ్రామోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలు గ్రామీణ యువతలో ఆరోగ్యం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. వన్‌టౌన్ ఎస్ఐ సైదులు, కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. కోలాటం, భరతనాట్యం, సరదా ఆటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈశా గ్రామోత్సవం పోటీలు సెప్టెంబర్ 6 వరకు మూడు దశల్లో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు రూ. కోటి విలువైన నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నట్లు వెల్లడించారు.




## నల్గొండలో ఘనంగా 18వ ఈశా గ్రామోత్సవం

### -గ్రామీణ యువతలో ఉత్సాహం నింపిన ఈశా గ్రామోత్సవం

### -ఆటల సందడిలో గ్రామీణ ఐక్యతకు నిదర్శనమైన ఈశా- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి

**నల్గొండ జులై 26,(ప్రజా జ్యోతి ):**
నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం 18వ ఈశా గ్రామోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలు గ్రామీణ యువతలో ఆరోగ్యం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. వన్‌టౌన్ ఎస్ఐ సైదులు, కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. కోలాటం, భరతనాట్యం, సరదా ఆటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈశా గ్రామోత్సవం పోటీలు సెప్టెంబర్ 6 వరకు మూడు దశల్లో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




విజేతలకు రూ. కోటి విలువైన నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

## వృత్తి విలువలను పెంపొందించాలి

### ఘనంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**నడిగూడెం, జులై 26, ప్రజా జ్యోతి:**
నడిగూడెం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం స్థానికంగా ఘనంగా నిర్వహించారు. నడిగూడెం సర్పంచ్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దున్న శ్రీనివాస్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రిక విలువలను పెంపొందించేలా పాత్రికేయులు పనిచేయాలని అన్నారు. సమస్యలను వెలికి తీసి పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో పత్రికా రంగానికి ఎంతో ప్రాముఖ్యత, విలువ ఉన్నందున అందుకు అనుగుణంగా పనిచేస్తూ పత్రిక విలువలను పెంపొందించాలన్నారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రజాప్రతినిధులకు, నాయకులకు సహకరిస్తూ సమస్యలను ప్రతిబింబించేలా వార్తలు రాయాలన్నారు. వార్తల కోసం పోటీ పడాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు మంచి పనులు చేసినప్పుడు అభినందిస్తూ వార్తలు రాయాలని ఏమైనా తప్పులు దొర్లితే వాటిని కూడా పత్రికల ద్వారా ప్రజలకు తెలియపరచడంలో తప్పు లేదని అన్నారు. పాత్రికేయులు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రధాన భూమిక వహించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిపనులనుపత్రికలద్వారాఅందరికీ తెలియపరచాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ పత్రిక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు లింగయ్య, బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కుంచం ఉపేందర్, కోశాధికారి షేక్. మహమ్మద్ రఫీ, సహాయ కార్యదర్శి ఏనుగుల వంశీ, ప్రచార కార్యదర్శి నెమ్మాది రమేష్, గౌరవ అధ్యక్షులుగా మొలుగూరి గోపి, గౌరవ సలహాదారులుగా కట్టెకోల గోవిందు, ప్రమాణ స్వీకారం చేశారు. పలు పార్టీల నాయకులు ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ గుర్తింపు పొందిన జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు, మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు, తెలుగుదేశం అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, భారత రాష్ట్ర సమితి నాయకులు ఎస్.కె. జలీల్, లాల్ బేగ్, బృందావన పురం సర్పంచ్ కంభంపాటి సరితా చైతన్య , ఏపూరి సుధీర్, మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక రైతు వేదిక ముందు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇకనుంచి సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతామని ప్రెస్ క్లబ్ సభ్యులు హామీ ఇచ్చారు.



## కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయం పాటించాలి

### మహేశ్వరం చంద్రకళ

**నూతనకల్, జూలై 26 (ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయం పాటించాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రకళ పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోవేదనకు గురవుతున్నారని, కార్యకర్తలు అందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి



తీసుకవచ్చారని, అధికారంలోకి వచ్చిన ఆనందం కూడా కార్యకర్తలకు లేకుండా కొంతమంది స్వార్థ రాజకీయాల కొరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వర్గాలుగా విభజించి కాంగ్రెస్ పార్టీని నాశనం చేయొద్దని,ఇకనైనా రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ, అధిష్టానం పెద్దలు త్వరగా స్పందించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోవేదనను తగ్గించి అందరిని సమన్వయపరిచి తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడాలని మహేశ్వరం చంద్రకళ అధిష్టానం పెద్దలను కోరారు.